# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియంత పాలనను గద్దె దించేవరకు జైళ్ల కు అక్రమ కేసులకు భయపడకుండా ప్రజల పక్షాన వుండి కొట్లడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్నను చట్ట సభకు పంపియాల్సిన బాధ్యత పట్టభద్రులది అని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా అన్నిచోట్ల ఎగరవేస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, ఎల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం



## రాందాస్ శ్రీనివాస్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష మెజార్టీతో గెలుపు ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీని వాస్ తెలిపారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన అంతమొందించి కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. విప్లవాత్మకమైన 6 గ్యారంటీల పథకాలతో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు చేరువైందని అన్నారు. మర్రిగూడ మండలం పదివేల మెజార్టీని సాధించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బహుమతిగా ఇస్తుందని రాందాస్ శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలతో ఆకర్షితులై ప్రతిపక్షాలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. భువనగిరి, నల్లగొండ లోక్‌సభ స్థానాలు హస్తగతమైనట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండలంలో భారత రాష్ట్ర సమితి పని అయిపోయిందని స్థానిక ఎన్నికల లోపు మండలం పూర్తిగా కాంగ్రెస్ మయమవుతుందని ఆయన జోష్యం చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ తమ సత్తాను చాటనున్నట్లు ఆయన వెల్లడించారు.

# డబుల్ ధమాకా బాధితులు పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలి



## సిఐ నవీన్ కుమార్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : డబుల్ ధమాకా స్కీమ్ ఆన్లైన్ నకిలీ కంపెనీ గౌతమ్ ఈగల్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాల బాధితులు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొంత నగదు పెడితే దానికి డబుల్ అమౌంట్ ఆరు నెలల్లో ఇస్తామని స్కీమును ఏర్పాటు చేసి అమాయక ప్రజలను మోసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అట్టి కేసులో బాధితులుగా ఉండి ఇంకనూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనివారు నిర్భయంగా మర్రిగూడ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి ఫిర్యాదు చేయాలని సిఐ నవీన్ కుమార్ సూచించారు. డబుల్ ధమాకాలో పెట్టిన డబ్బుల వివరాలు, డాక్యుమెంట్లకు సంబంధించిన వివరాలు త్వరితగతిన వెల్లడించినట్లయితే కోర్టులో నిందితులపై చార్జ్ షీట్ వేసి నష్టపోయిన బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరుగుతుందని సీఐ వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు

**- బీసీ యువజన సంఘం**

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్**

**- జీవో 26 ప్రకారం బీసీ కులగణన ప్రక్రియను ప్రారంభించాలి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో సమగ్ర కులగణన చేపడుతామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కులగణన పై ఏకగ్రీవ తీర్మానం చేశారన్నారు. జీవో 26 ను విడుదల చేయడంతో పాటు150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల వలన ఆలస్యం కావడం వలన ఎన్నికలు ముగిసినందున జీవో 26 ప్రకారం బీసీ కులగణన ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసారు. కులగణన చేయకుండా బీసీ రిజర్వేషన్లు పెంచకుండా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు ఆర్థికంగా లేరనే నేపంతో టికెట్లు ఇవ్వలేదని కనీసం స్థానిక స్థానిక సంస్థల ఎన్నికలో అయిన బీసీలు పోటీ చేసే అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ ఘాతంతో ఓరుగంటి రాఘవేంద్ర మృతి

## పలువురు నివాళులు, ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సాయిలు కుమారుడు (బండా)రాఘవేంద్ర (22) శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందినారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు అబ్బనబోయిన బాలకృష్ణ యాదవ్, వార్డు మెంబర్ యాట రామస్వామి ద్వారా పంపించినారు. అదేవిధంగా మునుగోడు ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, మునుగోడు గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ పాలకూరి నరసింహ గౌడ్‌లు కలిసి మృతుని కుటుంబానికి 5000 చొప్పున మొత్తం రూ10,000 రూపాయలను మృతుని కుటుంబానికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సురేష్, పిట్టల సురేందర్, రాజు, ముత్యాలు, స్వామి, వెంకన్న, రమేష్, సందీప్, సాయి, సాయి కుమార్, మహేష్ పాల్గొన్నారు.

# గ్రామ పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిపిఓ సురేష్ కుమార్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డిపిఓ సురేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో గల మురికి కాలువలను శుభ్రం చేసి మురికి లేకుండా చూడాలని ప్రతి మూడు రోజులకు ఒకసారి దోమల మందు ను కొట్టించాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో పారిశుధ్య పనులను చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి అనంతరం స్మశాన వాటిక, నర్సరీ, పల్లె ప్రకృతి వనంలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ లింగాల మల్లేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపర్తి వాసవి మాత ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలోని ఆలయంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ అమ్మవారిని పూజించిన వారికి సకల ఐశ్వర్య సుఖాలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు శంకరయ్య గుమ్మడవెల్లి సోమన్న గుండా రమేష్ మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో శనివారం ధన్వంతరి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలోని నిర్వహిస్తున్న హోమంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యకి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ నిర్వాహకులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



# నాణ్యమైన వైద్య సేవలందించాలి

## వినూత్న న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం డాక్టర్ జాస్తి సుబ్బారావు








కోదాడ, మేజర్ న్యూస్ : నాణ్యమైన వైద్య సేవలందించాలని డాక్టర్ జాస్తి సుబ్బారావు కోరారు. హుజూర్ నగర్ రోడ్డులో బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన వినూత్న న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హాస్పిటల్ డాక్టర్ వై శివ రోజాను అభినందించారు. వైద్యులు మీలా శ్రీపతిరెడ్డి, వి శ్రీనివాస్ రెడ్డి, బీవీఎస్ ప్రసాద్, వైద్యశాల ఇన్‌చార్జీ మహేందర్, వైద్యులు కమలాకర్, వేణుమాధవ్ పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ విజయం ఆధ్వర్యంలో

# అల్పాహారం పంపిణీ




కోదాడ, మేజర్ న్యూస్ : వాసవీ క్లబ్ విజయం ఆధ్వర్యంలో కోదండ రామాలయం ఆవరణలో అల్పాహారం పంపిణీ పంపిణీ చేశారు. వాసవీ మాత జయంతి సందర్భంగా భక్తులకు పులిహోర, రవ్వ కేసరి పంపిణీ చేశారు. ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి సన్స్ జ్యువెలరీస్ కుటుంబ సభ్యులంతా పూజ సామాగ్రితో పాటు పూజకు సహాయ సహకారాలు అందజేశారు. వాసవీ క్లబ్ విజయం ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్, యాదా కిరణ్, ఓరుగంటి నవీన్ కుమార జె చిన్న దుర్గాప్రసాద్, వంగవీటి గురుమూర్తి, చల్లా లక్ష్మీనర్సయ్య, విజయ శేఖర్, గరిణె శ్రీనివాసరావు, జగిని ప్రసాద్, సోమేశ్వరరావు, మధు పాల్గొన్నారు.

# నీటి సరఫరా పై తనిఖీలు



కోదాడ, మేజర్‌న్యూస్ : మునిసిపాలిటీ పరిధిలో నీటి సరఫరాపై తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక అధికారి గజ్జెల అన్నపూర్ణ, సిబ్బంది పలు వార్డులలో తనిఖీలు చేశారు. ప్రజలను నీటి సరఫరా వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# కౌలు రైతులకు రైతుబంధు, రైతు భీమా వర్తింపజేయాలి





కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కౌలు రైతులకు రైతుబంధు, రైతు భీమా వర్తింపజేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. సీపీఐ ఆఫీసులో రైతు సఘం అధ్యక్షుడు బొల్లు ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి మాట్లాడారు. నాయకులు లతీఫ్, చిన్న వెంకటరెడ్డి, కుటుంబరావు, కనగాల గిరి, అలవాల గురవయ్య, శ్రీను, పుల్లయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్, వెంకట్ బి వెంకటేశ్వర్లు, రామారావు, వీరబాబు పాల్గొన్నారు.

## నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి

# పాలకూరి అశోక్‌నీ అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్

## నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం చేసే పాలకూరి అశోక్ ను శాసన మండలి పంపిద్దాం



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌నీ అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్ పట్టభద్రులను కోరారు. శనివారం మండల కేంద్రంలోనీ సత్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పాలకురి అశోక్ కుమార్ గౌడ్‌కి బీసీ సంక్షేమ సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. పాలకురి అశోక్ కుమార్ గౌడ్ నిరుద్యోగుల కోసం, ఉద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేశాడని పేర్కొన్నారు. జీవో నెంబర్ 46 తొలగించాలని పోరాటం చేసి ఆమరణ నిరాహారదీక్ష చేశాడన్నారు. జీవో నెంబర్ 317 తొలగించాలని ఉద్యమాలు, నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం చేసి జైలు జీవితం గడిపాడని అన్నారు.వెంటనే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల ఖాళీలను నింపాలని, గ్రూప్-1, గ్రూప్-2,గ్రూప్-3లలో పోస్టులు పెంచాలని చాలా ఉద్యమాలు చేసే ప్రశ్నించే గొంతుకను శాసన మండలికి పంపించాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం చట్ట సభలలో పోరాడుతాడని, మే 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 18 పై మొదటి ప్రియార్టీ ఓటు వేసి అశోక్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు తండు శివ, కాసాని శివాజీ, తండు పృథ్వి, వంశీ, మహేష్, సాయి క్రిష్ణ, శంకర్, లవకుమార్, శివ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత పుట్టినరోజు వేడుకలు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. శనివారం మాల్ వెంకటేశ్వర స్వామి కొండపైన వాసవి మాత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి మాత కు వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, మాల్ పట్టణ అధ్యక్షుడు వాస శ్రీను, ఆర్య వైశ్య సంఘం నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

